సాక్షి పశ్చిమగోదావరి

గురువారం । 20 । మార్చి । 2025



ఉజ్వల భవితకు పాలిటెక్నిక్

ఇటీవల కాలంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు పెరిగాయి. దీంతో పాలిటెక్నిక్ కోర్సులపై దృష్టి పెడుతున్నారు. 8లో ▸



దోపిడీ కేసులో ముగ్గురి అరెస్ట్

ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలో గత నెలలో రూ.2.40 లక్షలు దోచుకెళ్లిన దారి దోపిడీ ముఠాను ఏలూరు వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. 8లో ▸

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ గురువారం (సాయంత్రం)	సహరి శుక్రవారం (ఉదయం)
భీమవరం	6.20	4.47
నరసాపురం	6.21	4.45
తాడేపల్లిగూడెం	6.15	4.56

ఇదేం.. న్యాయం సార్?

- పెళ్లికి స్కూల్ బస్సులు నడిపారని రూ. 1.85 లక్షల జరిమానా
- తణుకులో చంద్రబాబు పర్యటనకు స్కూల్ బస్సుల్లోనే జనం తరలింపు
- అధికారుల ఒత్తిడితో బస్సులు పంపిన యాజమాన్యాలు
- రవాణ శాఖ తీరుపై ముక్కున వేలేసుకుంటున్న జనం



పెళ్లి బృందాన్ని తీసుకెళ్తున్నారంటూ గత నెలలో సీజ్ చేసిన స్కూల్ బస్సు (ఫైల్)



సీఎం చంద్రబాబు తణుకు సభకు స్కూల్ బస్సులో జనం తరలింపు(ఫైల్)

సాక్షి, భీమవరం: జిల్లాలోని భీమవరం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం రవాణా శాఖ కార్యాలయాల పరిధిలో 1,327 స్కూల్ బస్సులు ఉన్నాయి. నిబంధనలు మేరకు స్కూల్ బస్సులు విద్యార్థుల రవాణకు మాత్రమే వినియోగించాలి. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు, వరదలు, భూకంపాలు తదితర విపత్తులు, అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైతే స్కూల్ బస్సులు వినియోగించుకోవచ్చు. ఇతర ప్రైవేట్ అవసరాలకు వాటిని తీసుకువెళ్లకూడదు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే రవాణ శాఖ అధికారులు సంబంధిత స్కూల్ బస్సు పర్మిట్ సస్పెన్షన్‌తో పాటు రూ.10,000 జరిమానా, ఒక్కో సీటుకు రూ.1120 చొప్పున పన్ను విధిస్తారు. ఈ మేరకు గత నెల్లో భీమవరం నుంచి పెళ్లి బృందాలను తీసుకెళ్తున్న మూడు బస్సులను అధికారులు సీజ్ చేసి భారీ మొత్తంలో జరిమానాలు విధించడం ప్రైవేట్ స్కూల్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.

> **గత నెల 17న రాత్రి** భీమవరం నుంచి గణపవరానికి పెళ్లి బృందాలను తీసుకెళ్తున్న రెండు స్కూల్ బస్సులు, భీమవరం నుంచి ఆకివీడు వెళ్తున్న ఒక స్కూల్ బస్సును రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు. వాటిని భీమవరంలోని రవాణా శాఖ సీజర్ యార్డుకు తరలించి మూడింటికి కలిపి నుంచి రూ. 1,85,540 జరిమానా వసూలు చేశారు.

అంతలోనే ఇలా.. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు తణుకు పర్యటనకు వచ్చిన సందర్భంగా జన సమీకరణ కోసం అధికారులు ప్రైవేట్ స్కూల్ బస్సులనే వినియోగించడం గమనార్హం. ప్రజావేదిక కోసం తణుకు, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో స్కూల్ బస్సులను వినియోగించి జనాలను సభా ప్రాంగణానికి తరలించారు. నిబంధనలు మేరకు జనాన్ని తరలించేందుకు ఆర్టీసీ, ఇతర ప్రజా రవాణ వాహనాలు వినియోగించాల్సి ఉండగా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి బస్సులు తీసుకొచ్చారు. పెళ్లి బృందాలను తీసుకువెళ్లారని చెప్పి కేసులు పెట్టి జరిమానాలు విధించిన అధికారులే నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సుల్లో సభలకు జనాలను తరలించడం యాజమాన్యాలను విస్మయానికి గురిచేస్తోంది. అధికారుల తీరుపై ప్రశ్నించాలని కొందరు భావించినప్పటికి లేనిపోని కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తారన్న ఉద్దేశ్యంతో మిన్నకుండిపోయినట్టు సమాచారం. కాగా ఈ విషయమై మాట్లాడేందుకు రవాణశాఖ అధికారులు సుముఖత చూపలేదు.

దాడిలో గాయపడ్డ వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి



గంధం బోసు (ఫైల్)

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం తాటాకులగూడెంలో గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త గంధం బోసు(31) బుధవారం సాయంత్రం మృతి చెందాడు. బోసును కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వైద్యులు చెప్పారు. బోసుపై దాడి జరిగి 48 గంటలు గడిచినా కారణాలు తెలియలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నప్పటికీ దాడి చేసిన వ్యక్తుల ఆచూకీ తెలియకపోవడం పట్ల నియోజకవర్గంలో భారీ స్థాయిలో చర్చ జరుగుతుంది. బోసుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సమన్వయ కర్త కారుమూరి సునీల్, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజులు డిమాండ్ చేశారు. దాడి జరిగి రెండు రోజులు గడుస్తున్నా నిందితులను కనిపెట్టడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. ప్రశాంతమైన ఏజెన్సీ ప్రాంతంలో బోసు హత్యతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. జీలుగుమిల్లి జాతరలో అవకతవకలపై వచ్చిన వార్తలను బోసు ఫార్వార్డ్ చేయడంతో టీడీపీ నాయకుడు వెంకటేశ్వరరావు ఫోన్‌లోనే బోసును బెదిరించిన కొద్దిరోజుల్లోనే బోసుపై దాడి జరగడం, బోసు మృతి చెందడం చూస్తుంటే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.

న్యూస్‌రీల్

27న మెగా జాబ్‌మేళా



వివరాలు వెల్లడిస్తున్న సీఎస్ఎన్ యాజమాన్యం

భీమవరం: స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డాక్టర్ సీఎస్ఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో భీమవరంలోని సీఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎస్ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ పోతిన లోకమాన్ చెప్పారు. బుధవారం కళాశాలలో మాట్లాడుతూ జాబ్‌మేళాకు దాదాపు 20 కంపెనీలు హాజరుకానున్నాయని పీజీ, డిగ్రీ, బీటెక్, ఇంటర్, పదో తరగతి విద్యార్థులు ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొనవచ్చన్నారు. దీనికి ఆన్‌లైన్ ద్వారా, కళాశాలకు నేరుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ సకుమళ్ల సత్యనారాయణ, కో-ఆర్డినేటర్ ఎం.రాధిక తదితరులు పాల్గొన్నారు.

యూత్ పార్లమెంట్ నిర్వహణకు డీఎన్నార్ ఎంపిక

భీమవరం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 కార్యక్రమం ఈ నెల 24,25 తేదీల్లో నిర్వహించనున్నట్లు భీమవరం డీఎన్నార్ కళాశాల ప్రిన్సిపల్ జి.మోజెస్ చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణకు డీఎన్నార్‌ను నోడల్ కళాశాలగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఎంపిక చేసిందన్నారు. రెండు జిల్లాల నుంచి వచ్చిన 454 వీడియోలను పరిశీలించి వాటిలో 150 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఒన్ నేషన్-ఒన్ ఎలక్షన్ అనే అంశంపై మూడు నిమిషాలు మాట్లాడాల్సి ఉంటుందని చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు డివిజన్-2 ఈఈగా మూర్తి



బాధ్యతలు స్వీకరించిన మూర్తిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రాజెక్టు సిబ్బంది

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు డివిజన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఏఎస్ఎల్ఎన్ఎస్ మూర్తి బాధ్యతలు స్వీకరించారు. పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించిన మూర్తిని సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. జలవనరుల శాఖలో పదోన్నతులు పోలవరం ప్రాజెక్టు జలవనరుల శాఖ అధికారులకు పదోన్నతులు లభించాయి. పి.వెంకటరమణ డివిజన్-1 ఈఈగా, ఏఎస్ఎల్ఎస్ఎన్ మూర్తి డివిజన్-2 ఈఈగా, డి.శ్రీనివాసరావు డివిజన్-3 ఈఈగా, కె.సుబ్రహ్మణ్యం డివిజన్-4 ఈఈగా, జి.కృష్ణ, డివిజన్-5 ఈఈగా, కె.బాలకృష్ణమూర్తి డివిజన్-6ఈఈగా, డి.దామోదరం డివిజన్-7ఈఈగా, కె.పుల్లారావు డివిజన్-8ఈఈగా పదోన్నతులు పొందినట్లు అధికారులు పేర్కొన్నారు.

విద్యాసంస్థల బస్సులపై కేసుల నమోదు



ఒక విద్యాసంస్థకు చెందిన బస్సులో తనిఖీ చేస్తున్న ఎంవీఐ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ అధికారులు బుధవారం విద్యా సంస్థల బస్సుల తనిఖీలు నిర్వహించి 8 కేసులు నమోదు చేసినట్టు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీమ్ తెలిపారు. ఫిట్‌నెస్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా తదితర అంశాలను పరిశీలించి ఆయా సర్టిఫికెట్లు లేని, నిబంధనలకు విరుద్ధంగా నడుతుపున్న 8 బస్సులపై కేసులు నమోదు చేసినట్టు వివరించారు.

అభయాంజనేయస్వామి హుండీ లెక్కింపు

పెదపాడు: అభయాంజనేయస్వామి హుండీ ఆదాయం రూ.12,08,963 వచ్చినట్లు ఆలయ ఈఓ పీ.తారకేశ్వరరావు తెలిపారు. అభయాంజనేయస్వామి హుండీ ఆదాయం లెక్కింపు బుధవారం నిర్వహించారు. 80 రోజులకు జరిగిన లెక్కింపులో ఈ ఆదాయం వచ్చిందని పర్యవేక్షణాధికారి సురేష్ కుమార్ తెలిపారు.

కొల్లేరుపై సుప్రీంలో వాదనలు

- ఏప్రిల్ 2న మరోసారి విచారణ
- సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీని పూర్తి నివేదిక కోరిన సుప్రీం
- అక్రమ చెరువుల ధ్వంసం వివరాలు అందించిన అటవీశాఖ



కైకలూరు: కొల్లేరు అభయారణ్యంపై సుప్రీంకోర్టులో బుధవారం వాడివేడిగా వాదనలు సాగాయి. కొల్లేరు సంరక్షణ కోసం 2006 ఏప్రిల్ 10న సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయలేదని, కొల్లేరు సరస్సులో అక్రమంగా చేపల చెరువుల సాగు జరుగుతోందని కాకినాడకు చెందిన విశ్రాంత ఉద్యోగి మృత్యుంజయరావు 2004 సెప్టెంబరులో పిటిషన్ వేశారు. దీనిపై ఈ ఏడాది జనవరి 16న సుప్రీంకోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్.గవాయి, జస్టిస్ ఆగస్టీ జార్జ్ మసీహ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లోపు కొల్లేరు సరిహద్దులు గుర్తించి అక్షాంశాలు, రేఖాంశాలు ఖరారు చేసి, కొల్లేరు ప్రజలకు అవగాహన కల్పించాలని, అక్రమ చేపల చెరువులను తొలగించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కేసు మార్చి 14న విచారిస్తామని పేర్కొంది. దీంతో ఈ నెల 19 వరకు ప్రభుత్వం గడువు కోరింది. ఈ నేపథ్యంలో అటవీశాఖ నివేదిక అందించింది.

సీఈసీ నివేదిక సమర్పించాలని ఆదేశం

సుప్రీంకోర్టులో బుధవారం కొల్లేరు అంశంపై విచారణ కొనసాగింది. కొల్లేరు అభయారణ్యాన్ని 5వ కాంటూరు నుంచి 3వ కాంటూరు వరకు కుదించి మిగులు భూములు పంపిణీ చేయాలని కొల్లేరు పరివాహక గ్రామాల ప్రజలు అనేక పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డుకు నివేదికలు పంపింది. వైల్డ్ లైఫ్ బోర్డు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ(సీఈసీ)ని నియమించింది. సుకుమార్, అజీజ్ అనే రెండు కమిటీలు అభయారణ్య కుదింపు అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదికలు సీఈసీకి అందించాయి. ఈ కమిటీల పూర్తి సారాంశాన్ని, కొల్లేరు కాంటూరు కుదింపు సాధ్యాసాధ్యాలకు చేసిన సిఫార్సులను ఏప్రిల్ 2న సుప్రీంకోర్టుకు నివేదించాలని సీఈసీని కోర్టు ఆదేశించింది.

9,500 ఎకరాల్లో చెరువులకు గండ్లు

కొల్లేరులో అక్రమ చేపల చెరువులు ఉన్నాయని అటవీశాఖ గతంలో సుప్రీంకోర్టుకు నివేదిక అందించింది. కొల్లేరులో మత్స్యకారుల జీవనోపాధికి అడ్డంకులు కల్పించమని, ప్రభుత్వం వారికి అవగాహన కల్పించి కోర్టు ఉత్తర్వుల అమలుకు అడ్డు తగలకుండా చెరువుల ధ్వంసంపై చర్యలు తీసుకోవాలని సుప్రీం సూచించింది. రెండు జిల్లాల్లో 18 వేల ఎకరాల చెరువులకు గండ్లు కొట్టాల్సి ఉండగా కోర్టుకు నివేదిక పంపించే సమయానికి 9,500 ఎకరాల చెరువులకు అటవీశాఖ గండ్లు కొట్టింది. దీంతో అనేక గ్రామాల్లో గ్రామస్తులు నిరసన తెలిపారు.

బంగారం వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి



బంగారం వ్యాపారులతో మాట్లాడుతున్న డీఎస్పీ

భీమవరం: ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు బంగారం అమ్మడానికి వస్తే అది దొంగ బంగారమా? కాదా? అని పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు గాని అమ్మకం గానీ చేయాలని డీఎస్పీ ఆర్‌జీ జయసూర్య అన్నారు. భీమవరం పట్టణ పరిధిలోని త్యాగరాజ భవన్‌లో బంగారు వ్యాపారస్తులకు బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బంగారపు షాపులలో జరిగే దొంగతనాల గురించి జాగ్రత్తలు వహించాలన్నారు. బంగారం వ్యాపారస్తులందరూ పోలీస్ వారికి సహకరించి దొంగతనాల నివారణలో సహకారం అందించాలని కోరారు. సమావేశంలో వన్ టౌన్, టూ టౌన్ సీఐలు ఎం.నాగరాజు, కాళీచరణ్, ఎస్సై కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

27న యలమంచిలి ఎంపీపీ ఎన్నిక

యలమంచిలి: ఈ నెల 27న యలమంచిలి ఎంపీపీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ నందిపాటి ప్రేమాన్విత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న నిర్వహించాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేసినట్లు చెప్పారు.

నిత్యావసరాల పంపిణీలో అవకతవకలపై కఠిన చర్యలు

భీమవరం: నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల అధికారులు, ఎండీయు, రేషన్ డీలర్ల అసోసియేషన్, గ్యాస్ డీలర్ల ప్రతినిధులతో జేసీ సమావేశమై నిత్యవసర సరుకులు పంపిణీ, దీపం-2 గ్యాస్ సిలెండర్ల సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన, కచ్చితమైన కొలతలతో నిత్యావసరాలు పంపిణీ జరగాలనే ధ్యేయంతో పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నిత్యవసరాల డీలర్లు, ఎండీయు ఆపరేటర్లు వినియోగదారుల నుంచి అదనపు రుసుం వసూలు చేసినా, కొలతలలో తేడా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో కొంతమంది అదనపు రుసుం వసూలు చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, విచారణ చేసి వాస్తవమైతే చర్యలు తప్పవన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

రైతులకు నోటీసులు అందించాలి

భీమవరం (ప్రకాశంచౌక్): రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిన గ్రామాలలోని రైతులకు 9(2) నోటీసులు అందచేయాలని జేసీ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ చాంబర్ లో రీ సర్వే, ఆర్ఓఆర్, ఇనాం ఎస్టేట్, ల్యాండ్ గ్రౌండింగ్, వెబ్ ల్యాండ్ తదితర అంశాల పురోగతిపై ఆయన సమీక్షించారు.

టెన్త్ పరీక్షకు 98 శాతం విద్యార్థుల హాజరు

భీమవరం: జిల్లా వ్యాప్తంగా 128 పరీక్షాకేంద్రాల్లో బుధవారం నిర్వహించిన పదో తరగతి హిందీ పరీక్షకు 98.29 శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఇ.నారాయణ చెప్పారు. 21,999 మంది హిందీ పరీక్షకు హాజరు కావాల్సి వుండగా 21,622 మంది హాజరయ్యారన్నారు. ఎస్ఎస్‌సీ(ఏపీఓఎస్ఎస్) ఆంగ్ల పరీక్షకు 457 మందికి 87 మంది విద్యార్థులు గైర్హాహాజరయ్యారన్నారు. 50 పరీక్షా కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్, 5 కేంద్రాల్లో జిల్లా స్థాయి పరిశీలకులు, 5 కేంద్రాల్లో జిల్లా విద్యాశాఖాధికారి, 7 కేంద్రాల్లో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ తనిఖీలు చేయగా ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈవో నారాయణ వివరించారు.

మహిళలపై నేరాల కట్టడికి శక్తి బృందాలు



శక్తి బృందాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం: మహిళలపై నేరాలు అరికట్టడానికి, వారి భద్రతకు భరోసాగా జిల్లా వ్యాప్తంగా 30 మంది సిబ్బందితో 5 శక్తి బృందాలు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి చెప్పారు. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన శక్తి టీంలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. శక్తి టీంలు జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్‌లు, ముఖ్య కూడళ్లలో మఫ్టీలో ఉంటారని, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పనిచేస్తారని చెప్పారు. ఆపద సమయంలో శక్తి యాప్‌కు వచ్చే ఎస్ఓఎస్ కాల్స్, డయల్ 112, 100 కాల్స్‌తో సంఘటనా స్థలానికి తక్షణం టీంలు వెళ్తాయన్నారు. యాప్‌లోని ఎస్ఓఎస్ ఆప్షన్ నొక్కితే వారి లొకేషన్, వీడియో, ఆడియో కంట్రోల్ రూంకు చేరుతుందన్నారు. అంతేకాకుండా ఫోన్ ఊపినా సమాచారం పోలీసులకు చేరుతుందని చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) వి.భీమారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన కాంట్రాక్టర్లు

కూటమి ప్రభుత్వం తమతో పనులు చేయించుకుని ఇంతవరకూ ఒక్క రూపాయి ఇవ్వలేదని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కాంట్రాక్టర్లు ఏలూరులో రోడ్డెక్కారు. దాదాపు రూ. 300 కోట్ల బకాయిలు ఇవ్వాలని.. కనీసం తమ మొర వినేవారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు.



ఏలూరు ఆర్అండ్‌బి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్టర్లు

- పది నెలలుగా బిల్లుల కోసం తిప్పలు
- ఏలూరు జిల్లాలో సుమారు రూ.300 కోట్ల బకాయిలు
- 20 ప్రభుత్వ శాఖల్లో నిలిచిన బిల్లులు



ఏలూరులో రోడ్లు ఊడ్చి నిరసన తెలుపుతున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కాంట్రాక్టర్లు

సాక్షి ప్రతినిధి, ఏలూరు/ఏలూరు(టూటౌన్) : కాంట్రాక్టర్లు రోడ్డెక్కారు.. సుమారు రూ.300 కోట్ల బకాయిలు నిలిచిపోవడంతో జిల్లాలో వందల మంది కాంట్రాక్టర్లు ఆందోళన బాట పట్టారు. ఏలూరు నగరంలోని ఆర్అండ్‌బీ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా రోడ్లు ఊడ్చుతూ నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారని ఆగమేఘాల మీద రోడ్లపై గుంతలు పూడ్చితే.. నెలలు గడిచినా పట్టించుకోవడం లేదంటూ అసోసియేషన్ సభ్యులు మండిపడ్డారు.

700 మంది కాంట్రాక్టర్లకు బకాయిలు

జిల్లాలో కాంట్రాక్టర్లు బకాయిల కోసం నిరసన గళం విప్పారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల కాంట్రాక్టర్లు, మున్సిపల్ కాంట్రాక్టర్లు, బీఏఐ, ఎస్ఏబీఐ సభ్యులు పాల్గొన్నారు. ఏలూరు జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో సుమారు రూ.300 కోట్ల బకాయిలున్నాయని, మున్సిపాల్టీలు, నగరపాలక సంస్థల్లో నామినేషన్ ప్రాతిపదికన, ఇతర పనులు నిర్వహించినా బిల్లులు మంజూరు కాలేదు. జిల్లాలో ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ శాఖల్లోని రూ.130 నుంచి రూ.150 కోట్ల పైచిలుకు, సోషల్ వెల్ఫేర్‌లో రూ.30 కోట్లు, జనరల్ ఫండ్ కింద పనులకు మరో రూ.30 కోట్లు, పంచాయితీరాజ్‌లో రూ.10 కోట్లు, విద్యాశాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అన్న క్యాంటీన్లు అన్ని కలిపి మరో రూ.20 కోట్లకుపైగా బకాయిలు ఉన్నాయి. ఏలూరు నగరంలో జనరల్ ఫండ్ కింద నిర్వహించిన పనులకు రూ.12 కోట్లు, ఇరిగేషన్ రూ.25 కోట్లు, పంచాయతీరాజ్ బకాయిలు, ఏలూరు డివిజన్‌లో రూ.8 కోట్లు, ఆర్అండ్‌బీ పనులకు సంబంధించి రూ.40 కోట్లు, సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి రూ.10 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 200 మంది కాంట్రాక్టర్లు, ఉభయగోదావరి జిల్లాలో 700 మంది కాంట్రాక్టర్లకు బకా యిలు రావాల్సి ఉంది. ఇలా అయితే కాంట్రాక్టర్లు పూర్తిగా అప్పులుపాలై రోడ్డునపడే పరిస్థితులుంటాయని, నిరర్థక ఆస్తులు (ఎంపీఏ) చెక్కు బౌన్సులతో ఎక్కువ మంది ఇబ్బందులు పడుతున్నారని అసోసియేషన్ చైర్మన్ సతీష్ చౌదరి తెలిపారు. తమ కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని వాపోయారు. నెలాఖరు నాటికి బకాయిలు చెల్లించకపోతే భవిష్యత్తులో ఏ ప్రభుత్వ పనికి టెండర్లు వేయబోమని స్పష్టం చేశారు.

క్లుప్తంగా

ఐఈఈఈతో జీవితం ఉన్నతం


ఏపీ నిట్‌లో మాట్లాడుతున్న కప్పగంటు రామకృష్ణ

తాడేపల్లిగూడెం: విద్యార్థులు తమ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడం కోసం ఐఈఈఈ ఎంతగానో ఉపయోగపడుతుందని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పూర్వ జీఎం డాక్టర్ కప్పగంటు రామకృష్ణ తెలిపారు. ఏపీ నిట్‌లో బుధవారం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం, డీఎస్ఐఆర్, సీఆర్‌డీ హెచ్ఐ, ఈఈఈ నిట్ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జాయింట్ చాప్టర్ వైజాగ్‌బే విభాగం సహకారంతో అధునాతన సాంకేతికతలు, భవిష్యత్ అవకాశాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్మార్ట్ ఎలక్ట్రికల్ గ్రిడ్‌లో ఎన్నో ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. వాటిని అందిపుచ్చుకొనేందుకు విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. రిజిస్ట్రార్, డీన్ ప్లానింగ్ దినేష్‌రెడ్డి, వి.సందీప్ మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు సాంకేతికతపై పట్టు సాధించాలన్నారు. ఐఈఈఈలో సభ్యత్వం తీసుకోవడం ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. ఆచార్యులు పి.శంకర్, కిరణ్ తీపర్తి, వీరా కుమారి, మధు, దిలీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

కాళ్ళకూరు వెంకన్న హుండీ ఆదాయం రూ.13 లక్షలు


స్వామివారి హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

కాళ్ల: కాళ్ళకూరు గ్రామంలో వేంచేసియున్న స్వయంభూః శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు బుధవారం స్వామి వారి హుండీ ఆదాయం లెక్కించారు. 58 రోజులకు గాను రూ:13,74,218 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అరుణ్ కుమార్ తెలిపారు. గ్రామస్తులు, భక్తులు, మహిళా మండలి సభ్యులు దేవదాయ శాఖ తనిఖీదారు వర్ధినీడి వెంకటేశ్వరరావు సమక్షంలో హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

చోరీ కేసులో మరో నిందితుడి అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న సీఐ విజయ్‌కుమార్

పెనుగొండ: ఆచంట మండలం వల్లూరులో చోరీ కేసులో మరో నిందితుడు రాజమండ్రికి చెందిన యడ్ల వెంకటేష్‌ను అరెస్ట్ చేసినట్లు పెనుగొండ సీఐ రాయుడు విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 2న వడ్లమన్నాటి భాస్కరరావు వెంకటలక్ష్మి దంపతులను వారి నివాసంలో నిందితులు కత్తితో బెదిరించి సుమారు రూ.9 లక్షల విలువైన బంగారు ఆభరణాలు దొచుకెళ్లారు. దీనిపై వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి 5గురు నిందితులను ఈనెల 14న అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడు వెంకటేష్‌ను రాజమండ్రిలోని అతడి నివాసంలోనే అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడి నుంచి మంగళ సూత్రాలు, కొన పూసతో ఉన్న బంగారు బొందు, సుమారు నాలుగున్నర కాసుల బంగారం, వెండి చెంబు, వెండి పట్టీలు, మరికొంత వెండి స్వాధీనం చేసుకొన్నట్లు వివరించారు. కేసు త్వరితగతిన పురోగతి సాధించడానికి కృషి చేసిన డీఎస్పీ డాక్టర్ జి వేద, సీఐ రాయుడు విజయ్‌కుమార్, ఆచంట ఎస్సై కేవీ రమణను ఎస్పీ నయీం అస్మీ అభినందించారు.

ఉజ్వల భవితకు పాలిటెక్నిక్

- దరఖాస్తుకు ఏప్రిల్ 15 వరకూ గడువు
- ఏప్రిల్ 30న పాలిసెట్ పరీక్ష
- జిల్లాలో 7 పాలిటెక్నిక్ కళాశాలలు
- అందుబాటులో 2,536 సీట్లు


జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ప్రపంచం సాంకేతిక పరిజ్ఞానంతో పరుగులు పెడుతున్న వేళ విద్యార్థులు కూడా సాంకేతికతకు సంబంధించిన కోర్సులను నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇంజనీరింగ్‌లో సైతం కంప్యూటర్ ఆధారిత కోర్సులవైపే మొగ్గు చూపుతున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసే విద్యార్థుల కంటే ముందుగానే ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశం పాలిటెక్నిక్ పూర్తి చేసిన అభ్యర్థులకు లభిస్తుంది. దీంతో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సుపై దృష్టి పెడుతున్నారు.

సాంకేతిక విద్యకు పునాది

సాంకేతిక విద్యకు పునాది వేసే పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష ఏప్రిల్ 30వ తేదీన జరగనుంది. ఈ మేరకు సాంకేతిక విద్యా శాఖ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్–2025ను ప్రకటించింది. ఈ పరీక్ష ద్వారా రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలు పొందవచ్చు. పాలిటెక్నిక్ ప్రవేశం ద్వారా తక్కువ ఖర్చుతో ప్రాథమికంగా సాంకేతిక విద్య లభిస్తే, దానిని పునాదిగా మార్చుకుని భావి జీవితానికి బాటలు వేసుకునే అవకాశం లభిస్తుంది. గ్రామీణ పేద విద్యార్థులు ఇంజినీరింగ్ వంటి ఉన్నత సాంకేతిక విద్యను అందుకోవాలంటే ఎక్కువ ఖర్చుతో కూడుకుంది. వారికి పాలిటెక్నిక్ కోర్సులు చక్కని వేదికలని పలువురు సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. పాలిసెట్ ద్వారా పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరి విలువైన సాంకేతిక విజ్ఞానాన్ని సొంతం చేసుకుని సత్వర ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందొచ్చని సూచిస్తున్నారు.

దరఖాస్తుకు ఏప్రిల్ 15 వరకూ గడువు

పాలిసెట్‌కు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు రాష్ట సాంకేతిక విద్య, శిక్షణా మండలి ఈ నెల 10వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి గాను ఈ నెల 12వ తేదీ నుంచే ఫీజులను ఆన్‌లైన్‌లో గేట్‌వే ద్వారా చెల్లించే సౌకర్యం అందుబాటులో ఉంచారు. పాలిసెట్ ఎంట్రన్స్ రాయదలుచుకున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 15వ తేదీ వరకూ గడువు ఉంది. 10వ తరగతి, తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు, ఈ ఏడాది అటువంటి పరీక్షలు రాస్తున్న వారు కూడా పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష 120 మార్కులకు నిర్వహిస్తారు. పదో తరగతి సిలబస్ ఆధారంగా ఈ పరీక్ష జరుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారు. ఎంట్రన్స్ పరీక్ష రాయడానికి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.100, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.400 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

లభించే కోర్సులు ఇవీ

పాలిటెక్నిక్‌లో వివిధ కోర్సులను జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు అందిస్తున్నాయి. ఆయా కళాశాలల్లో కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్ తదితర కోర్సులు అందుబాటులో ఉంటాయి. పలు చోట్ల ఒక్కో కోర్సులో ఒక్కో బ్రాంచికి 60 నుంచి 120 వరకు సీట్లు అందుబాటులో ఉంటాయి. పాలిటెక్నిక్ కోర్సుల కాల వ్యవధి మూడేళ్ల వరకు ఉంటుంది. ఆరు నెలల పాటు విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణ కూడా ఉంటుంది. విద్యార్థుల నైపుణ్యం పెంపొందించుకునే శిక్షణ సైతం ఇస్తారు.

జిల్లాలో 7 పాలిటెక్నిక్ కళాశాలలు

జిల్లాలో విద్యార్థులకు మొత్తం 7 పాలిటెక్నిక్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఏలూరులోని సీఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, హేలాపురి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, జంగారెడ్డిగూడెంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కలిదిండిలో డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నూజివీడులో నూజివీడు పాలిటెక్నిక్ కళాశాల, శ్రీ సారధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలున్నాయి. వాటన్నింటిలో కలిపి మొత్తం 2,536 సీట్లు వివిధ కోర్సుల్లో అందుబాటులో ఉన్నాయి. కాగా ముదినేపల్లిలో ఏవీఎన్ పాలిటెక్నిక్ కళాశాల ఉండగా ఈ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలు అతి స్వల్పంగా ఉండడంతో ఈ ఏడాది తమ కళాశాలను నిర్వహించలేమని, మూసివేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆ కళాశాల యాజమాన్యం సాంకేతిక విద్యాశాఖకు దరఖాస్తు చేసుకుంది.

సద్వినియోగం చేసుకోవాలి



పదో తరగతి ముగిసిన వెంటనే పాలిటెక్నిక్ చదివితే చిన్న వయసులోనే ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఉన్నత విద్యతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు ఉంటాయి. పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వారి సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలలో స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేస్తారు. అలాగే ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఆయా కళాశాలల్లో ఉచిత కోచింగ్ కూడా అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి మూడేళ్లకు కేవలం రూ.13 వేల వరకు ఖర్చు అవుతుంది. ఆ తర్వాత ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో చేరవచ్చు. లేదా ఉద్యోగానికి ప్రయత్నించవచ్చు.

– పెదపట్నం సుబ్రహ్మణ్యం, ఏపీ పాలిసెట్ ఏలూరు జిల్లా కో–ఆర్డినేటర్

రికవరీ చేసిన సెల్‌ఫోన్ల పంపిణీ


భీమవరం పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద సెల్‌ఫోన్లు అందిస్తున్న ఎస్పీ నయీం అస్మి

భీమవరం: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దొంగిలించబడిన, చేజార్చుకున్న రూ.23 లక్షల విలువైన 155 సెల్‌ఫోన్లను బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధితులకు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చోరీకి గురైన, పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి తొమ్మిది విడతల్లో సుమారు రూ.రెండు కోట్లు విలువైన 1,394 సెల్‌ఫోన్లు రికవరీచేసి బాధితులకు అందజేశామన్నారు. 9వ విడతలో 155 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించడంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అహ్మదున్నిషా, ఎస్సై నాగేశ్వరరావు ఇతర సిబ్బంది విశేషంగా కృషిచేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి భీమారావు, ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎంవీవీ సత్యనారాయణ, భీమవరం డీఎస్పీ రావూరి గణేష్ జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు నిరసనగా దున్నపోతుకు వినతిపత్రం


ఎస్సీ వర్గీకరణకు నిరసనగా రాయలం గ్రామంలో దున్నపోతుకు వినతిపత్రం అందిస్తున్న మాలమహానాడు నేతలు

భీమవరం: ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యుత్సాహం తన రాజకీయ పతనానికి నాంది పలుకుతుందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం మద్దతు ఇవ్వడాన్ని నిరసిస్తూ బుధవారం భీమవరం నియోజకవర్గం రాయలం గ్రామంలో వినూత్నంగా దున్నపోతుకు వినతిపత్రం అందజేస్తుండగా భీమవరం టూటౌన్ సీఐ జి.కాళీచరణ్, ఎస్సైలు రెహమాన్, ఇజ్రాయిల్ అడ్డుకున్నారు. అనంతరం పుష్పరాజ్ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు వర్గీకరణ విషయంలో చేసిన తప్పుల వల్లనే కొన్నేళ్లు అధికారానికి దూరమయ్యారని మళ్లీ కూటమి ప్రభుత్వంతో అంటకాగి ఎస్సీ వర్గీకరణ చేయడం రాజకీయ పతనానికి దారితీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో మాల, మాదిగలు అన్నదమ్ముల భావంతో కలిసి మెలిసి ఉంటుండగా వర్గీకరణ పేరుతో వారిని విడగొట్టి పబ్బం కడుపుకోవాలని చంద్రబాబు చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ చెల్లుబాటు కాదని ముఖ్యమంత్రి స్థాయిలో మీరు తెలుసుకోవాలని రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వాలు పనిచేయడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా చెల్లుబాటు కానీ వర్గీకరణ విషయాన్ని పక్కన పెట్టి రిజర్వేషన్లు పెంచే ఆలోచనలో చేయాలని, లేకుంటే వినూత్న రీతిలో నిరసనలు తెలియజేస్తామని పుష్పరాజ్ హెచ్చరించారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు నేతల సువర్ణరాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చిగురుపాటి రాజేష్, పిట్టా వినోద్ కుమార్,గడ్డం అబ్రహం, జొన్నల వజ్రం, యాకోబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: మైనర్‌ను నిర్బంధించి లైంగిక దాడికి పాల్పడిన కేసులో యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ జబీర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలివి. జంగారెడ్డిగూడెంకు చెందిన బాలిక స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతోంది. 7 నెలల క్రితం పక్కింటి అమ్మాయి ద్వారా నేకూరి ప్రదీప్‌కుమార్ బాలికకు పరిచయం అయ్యాడు. తరచుగా వారిద్దరు మాట్లాడుకుండటాన్ని గమనించిన బాలిక తల్లి మందలించి, బాలికను అశ్వారావుపేటలోని బంధువుల ఇంటికి పంపింది. అయితే బాలిక ఇంట్లో తెలియకుండా జంగారెడ్డిగూడెం రాగా, ప్రదీప్‌కుమార్ ఆడమిల్లి తీసుకువెళ్లాడు. దీంతో బాలిక తల్లి విషయాన్ని పెద్దల్లో పెట్టి బాలికను ఇంటికి తీసుకు వచ్చింది. తిరిగి ఫిబ్రవరి 25వ తేదీన బాలిక తల్లి పనికి వెళ్లిన సమయంలో బాలిక ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బాలిక ఏలూరులోని ప్రదీప్‌కుమార్ అక్క హారిక ఇంటి వద్ద బాలిక ఉన్నట్లు గుర్తించి, బాలిక తల్లి, ఆమె మరిది ఏలూరు వెళ్లి ఇంటికి తీసుకువచ్చారు. తనను నిర్బంధించి లైంగిక దాడికి పాల్పడ్డాడని, ఇంటికి వెళ్తానని చెబితే కొట్టారని బాలిక, ఆమె తల్లి ఫిర్యాదు చేయడంతో ప్రదీప్‌కుమార్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దారి దోపిడీ కేసులో ముగ్గురి అరెస్ట్


విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రావణ్ కుమార్

ఏలూరు టౌన్: ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలో గత నెలలో ఒక వ్యక్తి కళ్లల్లో కారం కొట్టి అతని వద్దనున్న రూ.2.40 లక్షలు దోచుకెళ్లిన దారి దోపిడీ ముఠాను ఏలూరు వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ శ్రావణ్‌కుమార్ బుధవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన కల్లపల్లి దుర్గా నాగ వెంకట కొండలరావు అలియాస్ పండు అనే వ్యక్తి ఏలూరులోని ఆదిత్య అసోసియేషన్ అనే హిందుస్థాన్ లివర్ సంస్థలో డ్రైవర్‌గా పనిచేసి మానివేశాడు. అక్కడ అకౌంటెంట్‌గా పనిచేసే గొట్ట వీరేష్ నిత్యం సంస్థ నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు నగదును వెంట తీసుకువెళ్లి తిరిగి మరలా ఉదయం కార్యాలయానికి తీసుకురావడాన్ని పండు గమనించాడు. ఆ సొమ్మును కాజేసేందుకు పండు తన స్నేహితులైన ఏలూరు నగరంలోని దక్షిణపు వీధి ప్రాంతానికి చెందిన గుమ్మల మణికంఠ, అతని బావమరిది కల్లపల్లి చందు అలియాస్ అచ్చులతో కలిసి వీరేష్ కదలికలపై రెక్కి నిర్వహించారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 22వ తేదీ రాత్రి విధులు ముగించుకుని వీరేష్ మోటారుసైకిల్ పై ఇంటికి వెళుతుండగా ముగ్గురూ కలిసి వీరేష్ కళ్లల్లో కారం కొట్టి అతని వద్దనున్న రూ 2.40 లక్షల నగదు బ్యాగును అపహరించి పారిపోయారు. బాధితుడు ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏలూరు వన్‌టౌన్ సీఐ జీ.సత్యనారాయణ ప్రత్యేక బృందంతో చాకచక్యంగా నిందితులను అరెస్ట్ చేశారని డీఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి రూ.1.90 లక్షల నగదును, మోటారు సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏలూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎ. సత్యనారాయణ, సీసీఎస్ సీఐ రాజశేఖర్, ఎస్సై కే.మదీనాబాషా, ఎస్సై బీ.నాగబాబు, సీసీఎస్ ఏఎస్సై ఎస్.రాజకుమార్, అహ్మద్, కానిస్టేబుళ్లు ఆర్.మోహనకృష్ణ, బీ నాగార్జున, ఎన్.శేషుకుమార్, ఎ.యశ్వంత్ కుమార్, టీ.సురేష్‌కుమార్, ఎండీ రుహుల్లాలను ఎస్పీ అభినందించారు.

మద్యం దుకాణంలో వ్యక్తిపై దాడి


దాడికి పాల్పడుతున్న అగంతుకుడు (సీసీ ఫుటేజీ చిత్రం), ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సిర్రా పండు

తణుకు అర్బన్ : మద్యం దుకాణంలో పనిచేస్తున్న వ్యక్తిపై గుర్తుతెలియని అగంతకుడు దాడిచేసిన ఘటన తణుకులో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. తణుకు ఉండ్రాజవరం జంక్షన్ గణేష్ చౌక్ ప్రాంతంలోని మద్యం దుకాణం (నైట్ పాయింట్)లో మద్యం విక్రయిస్తున్న పట్టణానికి చెందిన సిర్రా పండుపై గుర్తుతెలియని వ్యక్తి చేసిన దాడి భయభ్రాంతులకు గురిచేసింది. ద్విచక్ర వాహనంపై వచ్చిన అగంతకుడు మద్యం దుకాణం వద్దకు వచ్చి తచ్చాడిన తరువాత దుకాణంలో ఉన్న పండుపై ఇనుప రాడ్‌తో విచక్షణారహితంగా దాడిచేయడంతో బాధితుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బాధితుడిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ దాడికి సంబంధించి బయటకు వచ్చిన వీడియో ఫుటేజీలో దాడి జరిగిన తీరు భయాన్ని కొలిపే విధంగా ఉంది. దాడిచేసే సమయంలో దుకాణం వద్దకు వచ్చిన వారిని కూడా అగంతకుడు హెచ్చరించడం, ఆ తరువాత తాపీగా అతడు వాహనాన్ని స్టార్ట్ చేసుకుని వెళ్లడం సంచలనంగా మారింది. పోలీసులు ఘటనా ప్రాంతాన్ని పరిశీలించి సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. పండు కుటుంబ సభ్యులు.దళిత వర్గాలు తణుకు పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలి వచ్చి పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

■ బంగారము బ్యాంకులలో, ఫైనాన్స్ కంపెనీలో తనఖా ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. (2.5%లో Exchange) చేసి తక్షణమే పేమెంట్ సెటిల్ చేయబడును. ✆ : 70957 79269 [R-7055]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2612]

Wanted

■ భీమవరంలో చిన్నకిరాణా షాప్‌లో పని చేయుటకు వర్కర్స్ కావలెను. అనుభవం గల వారికి ఎక్కువ, అనుభవం లేని వారికి 8000. టైమింగ్స్: 9AM to 8.30 PM. ఫోన్: 9849887842 [HA-1240]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం.HYD. 7995365999 [HA-141]

గమనిక : సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సింది గా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైతులకు మెరుగైన సేవలందించాలి


జేసీ ధాత్రిరెడ్డి

ఏలూరు(మెట్రో): జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలందించాలని జాయింట్ కలెక్టర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రత్యేక అధికారి పి.ధాత్రి రెడ్డి అన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజన సభ స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం జేసీ, డీసీసీబీ ప్రత్యేక అధికారి ధాత్రిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు దరఖాస్తు చేసిన 20 రోజుల్లోగా పంట రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఏసీఎస్‌లో వ్యాపార కార్యకలాపాలను పూర్తిస్థాయిలో కంప్యూటరీకరించాలన్నారు. నిరర్థక రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రుణాల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. రుణాలను సక్రమంగా చెల్లించే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ర్యాంకింగ్ విధానాన్ని అమలు చేస్తామని, వారికి వడ్డీలో కొంత మొత్తం రాయితీపై రుణాలను అందిస్తామన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాబడి, వ్యయాలను ఆమోదించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను కూడా సభలో ఆమోదించారు. సమావేశంలో జిల్లా సహకార శాఖాధికారి ఏ.శ్రీనివాస్, డీసీసీబీ సీఈఓ సింహాచలం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు, సహకార శాఖ పర్సన్ ఇన్‌చార్జ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హోరాహోరీగా టెన్నిస్ పోటీలు

భీమవరం: భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్‌లో జరుగుతున్న రైక్స్ ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బుధవారం నిర్వహించిన పోటీల్లో ఫలితాలు ఇలా ఉన్నాయి. 35+ సింగిల్స్ విభాగంలో కన్నన్, అమిత్, విజయ్ ఆనంద్, 45+ సింగిల్స్ విభాగంలో ఎంవీఎల్ రాజు, సంపత్, రామకృష్ణయ్య, గోపాలకృష్ణ గెలుపొందారు. 70+ డబుల్స్ విభాగంలో రాంబాబు– సేతు జోడి, జీవీ సన్యాసిరాజు–గజపతి జోడి విజయం సాధించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

పాలకొల్లు సెంట్రల్: అపస్మారక స్థితిలో ఉన్న ఓ వ్యక్తి ఆసుపత్రిలో మృతి చెందాడు. బుధవారం ఉల్లంపర్రులో కనకదుర్గమ్మ ఆలయం వద్ద అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని స్థానికులు 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటికి అతను మృతి చెందాడు. మృతుని వివరాలు తెలిసిన వారు రూరల్ పోలీస్ స్టేషన్ నెంబర్ 08814 222233, 94407 96669లో సంప్రదించాలని రూరల్ ఎస్సై సురేంద్ర కుమార్ కోరారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India

అసెట్ రికవరీ బ్రాంచ్ - తాడేపల్లిగూడెం

9-15-1/1. లక్ష్మీనారాయణ థియేటర్ దగ్గర, తణుకు రోడ్, తాడేపల్లిగూడెం-534102

ఫోన్: 08818-225625, ఇ-మెయిల్: arb.tadepalligudem@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీసు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

విషయము : సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద బ్యాంకు వారికి గల బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు ఈ క్రింది తెలిపిన ఋణగ్రహీత / హామీదారుల వారికి చెందిన ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మా బ్రాంచ్‌ల యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన డిమాండ్ నోటీసులలో అందు లోని నిర్ణీత గడువులోగా బకాయి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరారు. నిర్దేశిత కాల వ్యవధిలోగా సదరు నోటీసు ను పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను దిగువ తెలిపిన తేదీలలో అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా బ్యాంకుకు బకాయి ఉన్న మొత్తం మీరు చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుట తప్పనిసరి అయినది. ఈ వేలం నిర్వహించబడుతున్న ఆస్తి రిజర్వు ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలతోపాటు ఇ-వేలం తేదీ మరియు సమయం మీకు విడిగా తెలియచేయబడును.

అందువలన అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా బ్యాంకునకు అయిన వ్యయాలు మరియు ఛార్జీలు, ఖర్చులు తదుపరి వడ్డీతో పాటు బ్యాంకునకు ఉన్న బకాయి మొత్తం మీరు చెల్లిస్తే ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య చేపట్టడం జరుగదు. మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

ఋణగ్రహీతలు/ సహ-ఋణదారులు/ హామీదారులు మరియు సెక్యూర్డ్ ఆస్తి వివరములు

1	ఋణగ్రహీత(లు): శ్రీ దాసరి దాక్టర్ బాబు, తండ్రి : శామ్యూల్, చర్చి దగ్గర, వడ్డిపర్రు, పశ్చిమ గోదావరి జిల్లా-534267. హామీదారు : శ్రీ తాడికొండ శామ్యూల్ క్రిస్టోఫర్, తండ్రి : శ్రీ జాకబ్ అగ్నేయస్, డి.నెం.4-4-30/1, క్రిస్టియన్ పేట, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా. డిమాండ్ నోటీసు తేది : 18.11.2019; స్వాధీనత తేది : 09.03.2021; ముందస్తు అమ్మకం నోటీసు ప్రకటన తేది : 10.03.2025; సెక్యూర్డ్ క్రెడిటార్: పాలకొల్లు బ్రాంచ్; స్థిరాస్తి వివరములు : ఏలూరు, ఆర్.ఆర్.పేట, వాసా వారి వీధి, శ్రీ తిరుపతమ్మ గుడి దగ్గర, డి.నెం.23/బి-7-20/1, టి.యస్.నెం.101/57 లోని 95.50 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఆర్‌సిసి భవనము శ్రీ దాసరి దాక్టర్‌బాబు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : రిజిస్టర్డు పార్టిషన్ డీడ్ నెం.2379/2011 లోని ఐటమ్ నెం.2 వారి ఉమ్మడి గోడ, దక్షిణం : రిజిస్టర్డు పార్టిషన్ డీడ్ నెం.2379/2011 లోని 4-6 వ్యక్తుల ఆస్తి, పడమర : చనపతి గురువులు గారి ఆస్తి, ఉత్తరం : హక్కుదారుల ఆస్తి.
2	ఋణగ్రహీత(లు) : 1.శ్రీ లక్ష్మీ దుర్గా గణేష్ ఆక్వా ఫుడ్స్, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ దూనపూడి రామకృష్ణ, డి.నెం.24-11-26, యస్1, దివ్య సాయి అపార్ట్‌మెంట్, బీఎస్ఎన్ఎల్ ఆఫీసు దగ్గర, కోర్ట్ వీధి, భీమవరం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.-534202. హామీదారులు : 2. శ్రీ దూనపూడి రామకృష్ణ, తండ్రి : డి.వెంకట సత్యనారాయణ, డి.నెం.6-80-1, రామాలయం వీధి, వెలగపాలెం, పోరూరు మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.-534265. 3. శ్రీమతి గుద్దాటి లక్ష్మీ సరస్వతి, భర్త : గుద్దాటి ఏడుకొండలు, డి.నెం.24-11-26, యస్1, దివ్య సాయి అపార్ట్‌మెంట్, బీఎస్ఎన్ఎల్ ఆఫీసు దగ్గర, కోర్ట్ వీధి, భీమవరం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.-534202. 4. శ్రీ గుద్దాటి ఏడుకొండలు, తండ్రి : గుద్దాటి సుబ్బారావు, డి.నెం.24-11-26, యస్1, దివ్య సాయి అపార్ట్‌మెంట్, బీఎస్ఎన్ఎల్ ఆఫీసు దగ్గర, శ్రీరామపురం, శివరావుపేట, భీమవరం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.-534202. డిమాండ్ నోటీసు తేది : 04.10.2023; స్వాధీనత తేది : 13.12.2023; ముందస్తు అమ్మకం నోటీసు ప్రకటన తేది : 10.03.2025; సెక్యూర్డ్ క్రెడిటార్: మార్టేరు బ్రాంచ్; స్థిరాస్తుల వివరములు : ఆస్తి నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం మరియు ఎస్.ఆర్.ఓ. పరిధి, భీమవరం మున్సిపాలిటీ నందు ఆర్.ఎస్.నెం. 441/ఏ1లోని 33వ వార్డు (పాత 1వ వార్డు మరియు కొత్త 36వ వార్డు), డి.నెం.24-11-27 నందు 435.6 చ.గజాల విస్తీర్ణంలోని నిర్మించబడిన 44.26 చ.గజాల అవిభాజ్యమైన వాటాతో గల దివ్య సాయి అపార్ట్‌మెంట్ (జి+3 భవనం), రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1250 చ.అడుగులతో గల కామన్ ఏరియాతో కలిపి ఫ్లాట్ నెం.ఎస్1 తో ఉన్న నివాసయోగ్యమైన ఫ్లాట్ శ్రీ గుద్దాటి ఏడుకొండలు, తండ్రి. గుద్దాటి సుబ్బారావు గారి పేరున కలదు. స్థలం యొక్క హద్దులు : తూర్పు : కొన్నావిత్తుల వెంకటేశ్వర శర్మ గారి స్థలం, దక్షిణం : టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ యొక్క క్వార్టర్స్, పడమర : దేశిక రామమోహన రావు గారి ఇల్లు, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు. ఫ్లాట్ నెం.ఎస్1 యొక్క హద్దులు : తూర్పు : కొన్నావిత్తుల వెంకటేశ్వర శర్మ గారి స్థలం, దక్షిణం : ఫ్లాట్ నెం.ఎస్1 & ఎస్2, పడమర : దేశిక రామమోహన రావు గారి ఇల్లు, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు. ఆస్తి నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపూర్ మండలం & ఎస్.ఆర్.ఓ., రుస్తుంబాద గ్రామంలోని దగ్గరలో గల డోర్ నెం.1-23, ఆర్.ఎస్.నెం.173/1ఏ లోని ఎకరా 0-12 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.173/2బి (సబ్-డివిజన్‌కు ముందు ఆర్.ఎస్.నెం.173/2ఏ, 173/1) లోని ఎకరా 0-88 సెంట్లు మొత్తం ఎకరా 1-00 సెంట్లు విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన స్థలం శ్రీ గుద్దాటి ఏడుకొండలు, తండ్రి. గుద్దాటి సుబ్బారావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : గుద్దాటి ఏడుకొండలు గారి ఎకరా 0-70 సెంట్లు భూమి, దక్షిణం : గెద్దం సువర్ణ కుమార్ గారి భూమి, పుంత మరియు పాముల రాజశేఖర్ గారి భూమి, పడమర : అద్దాల ధనలక్ష్మి గారి భూమి, ఉత్తరం : రోడ్డు మరియు శ్యామ్ మాస్టర్ గారి భూమి.
3	ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ ఎస్‌వి బ్రదర్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్: శ్రీ పెదపాటి సుధాకర్, ఆర్.యస్.నెం.355/3ఏ, డి.నెం.13-10-2/2, జేతనిపేట, మిషన్ హాస్పటల్ రోడ్, గునుపూడి, భీమవరం -534201, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. ప్రొప్రయిటర్ : శ్రీ పెదపాటి సుధాకర్, ఆర్.యస్.నెం.355/3ఏ, డి.నెం.13-10-2/2, జేతనిపేట, మిషన్ హాస్పటల్ రోడ్, గునుపూడి, భీమవరం-534201, ప.గో.జిల్లా, ఆం.ప్ర., హామీదారు: 1) శ్రీ శ్రీరాముల నాగు, తండ్రి : భరణికుమార్, డి.నెం.13-18-7/3, నల్లంవారి తోట, భీమవరం-534201, ప.గో.జిల్లా, ఆం.ప్ర., 2) పెదపాటి మేఘన, (పాలపర్తి శ్రీ దీప గారి చట్టరీత్యా వారసురాలు), తండ్రి : పి.సుధాకర్, ఆర్.యస్.నెం.355/3ఏ, డి.నెం.13-10-2/2, జేతనిపేట, మిషన్ హాస్పటల్ రోడ్డు, గునుపూడి, భీమవరం-534201, ప.గో.జిల్లా, ఆం.ప్ర., 3) పెదపాటి భాను శ్రీ, (పాలపర్తి శ్రీ దీప గారి చట్టరీత్యా వారసురాలు), ఆర్.యస్.నెం.355/3ఏ, డి.నెం.13-10-2/2, జేతనిపేట, మిషన్ హాస్పటల్ రోడ్డు, గునుపూడి, భీమవరం-534201, ప.గో.జిల్లా, ఆం.ప్ర. డిమాండ్ నోటీసు తేది : 05.11.2022; స్వాధీనత తేది : 16.02.2023; ముందస్తు అమ్మకం నోటీసు ప్రకటన తేది : 10.03.2025; సెక్యూర్డ్ క్రెడిటార్: భీమవరం బ్రాంచ్; స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం, గునుపూడి, మిషన్ హాస్పటల్ రోడ్డు, జేతనిపేట, డి.నెం.13-10-2/2, ఆర్.యస్.నెం.355/3ఏ వద్ద 484 చ.గ.లు విస్తీర్ణం గల భూమి & భవనము యావదాస్తికి హద్దులు: తూర్పు: అరేటి చంద్రశేఖర్ గారి ఇల్లు, పడమర: కొల్లి విలియమ్ జాన్ మణి గారి స్థలము, ఉత్తరం: నిట్టల ఫిలిప్స్ గారి ఇల్లు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు.
4	ఋణగ్రహీత(లు): శ్రీ పెదళ్ల శ్రీనివాసరావు (దరఖాస్తుదారు), తండ్రి: చింతన్న, డి.నెం.3-184, వెంకటనారాయణనగర్, పాలంగి గ్రామం, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534216. మరియు సహ-ఋణగ్రహీత: శ్రీమతి పెదళ్ల లలిత, భర్త : పెదళ్ల శ్రీనివాసరావు, డి.నెం.3-184, వెంకటనారాయణనగర్, పాలంగి గ్రామం,ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534216. హామీదారు: శ్రీ వెంకని వీర నాగేశ్వర రావు, తండ్రి: సూరయ్య, డి.నెం. 36-24-12, జూనియర్ కాలేజ్ రోడ్డు, గోగులమ్మ గుడి వీధి ప్రక్కన, రాజమండ్రి-533101. డిమాండ్ నోటీసు తేది : 03.08.2022; స్వాధీనత తేది : 30.12.2022; ముందస్తు అమ్మకం నోటీసు ప్రకటన తేది : 10.03.2025; సెక్యూర్డ్ క్రెడిటార్: ఉండ్రాజవరం బ్రాంచ్; స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తణుకు ఎస్ఆర్ఓ, ఉండ్రాజవరం మండలం, కె.సావరం గ్రామపంచాయతీ ప్రాంతం, కె.సావరం గ్రామం, కర్రావారి సావరం గ్రామపంచాయతీ ఏరియాలోని ఆర్ఎస్ నెం.32/2లో మొత్తం గా ఎకరాలు 2-16 సెంట్లలోని ఎ.1-26 సెంట్లు, కర్రా వారి సావరం గ్రామపంచాయతీకి చెందిన పిఆర్ నెం.24 తేది.27.09.2006 క్రింద ఉన్న ప్లాట్‌లకు మరియు ఆదే రకమైన, డోర్ నెం 2-311, ప్లాట్ నెం 18కి సమీపంలో ఉన్న 156 చదరపు గజాలు మరియు ప్లాట్‌లో పడమటి వైపున ఉన్న ప్లాట్లు నెం.164 చ.గజాల విస్తీర్ణంలో నెం:19 మొత్తం 320 చ.గజాల స్థలం. షెడ్యూల్ ఏ హద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్, తూర్పు: ప్లాటు నెం.18 యొక్క మిగిలిన భూమి, దక్షిణం: ప్లాటు నెం.లు 16 & 17, పడమర: రేఖపల్లి నాగ కృష్ణ ప్రసాద్ గారి యొక్క ఖాళీ స్థలం మరియు ప్లాటు నెం.లు 20 & 21. ఈ హద్దులలో మొత్తం 320 చ.గజాల నందు అవిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపు విస్తీర్ణం 36 చదరపు అడుగులు. బి షెడ్యూలు : పైన ఎ షెడ్యూలులో రాయల్ టవర్స్ అను పేరు మరియు శైలి గల అపార్ట్‌మెంట్ భవన నిర్మాణము నందు ఫ్లాట్ నెం.402 లోని 4వ అంతస్తులో 2 బెడ్‌రూమ్స్ గల ఫ్లాటునకుహద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : 7 అడుగుల వెడల్పు గల కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం : 4 అడుగుల వెడల్పు గల కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై. పై హద్దుల లో ఫ్లాట్ నెం.402 నందు ఆర్‌సిసి రూఫ్ కలిగిన 2 బెడ్‌రూమ్‌లు కలిగి మొత్తం 1100 చ.అ.ల విస్తీర్ణం. కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ 96 చ.అ.లు నందు అవిభాజ్యమైన ఉమ్మడి హక్కు గల కామన్ ఏరియాతో 102 చ.అ. విస్తీర్ణం మరియు అన్ని ఈజ్‌మెంటు హక్కులతో సహ.
5	ఋణగ్రహీత(లు): మెస్సర్స్ శ్రీనివాస ఆక్వా బ్రదర్స్, డి.నెం.3/83, మెయిన్ రోడ్, ఆర్య వైశ్య కళ్యాణ మండపం దగ్గర, ఏలూరుపాడు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534236. ప్రొప్రయిటర్ : శ్రీ సంకా హరి చంద్ర వెంకట ప్రసాద్, తండ్రి : శ్రీ రామమూర్తి, డి.నెం.9-153/7, మెయిన్ రోడ్, ఏలూరుపాడు, కాళ్ళ మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.-534236. హామీదారు : శ్రీమతి సంకా రామసీత, భర్త : సంకా హరిచంద్ర వెంకటప్రసాద్, డి.నెం.9-153/7, మెయిన్ రోడ్, ఏలూరుపాడు, కాళ్ళ మండలం, ప.గో.జిల్లా, ఆం.ప్ర.-534236. డిమాండ్ నోటీసు తేది : 06.10.2021; స్వాధీనత తేది : 14.03.2022; ముందస్తు అమ్మకం నోటీసు ప్రకటన తేది : 10.03.2025; సెక్యూర్డ్ క్రెడిటార్: భీమవరం బ్రాంచ్; స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : ఆం.ప్ర., కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, గురునాయిపాలెం, ఆర్.యస్.నెం.1070/6 & 1070/7ఏ, డి.నెం.3-118 వద్ద 242 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము అందలి ఒకే అంతస్తు కలిగిన ఆర్‌సిసి శ్లాబ్ రెసిడెన్షియల్ భవనము యావదాస్తి డాక్యుమెంట్ నెం.870/1990 ప్రకారం శ్రీ సంకా హరి చంద్ర వెంకట ప్రసాద్ గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : బి.సుబ్బయ్య గారి భూమి, దక్షిణం : రోడ్డు, తూర్పు : యస్.సోమేశ్వర రావు గారి భూమి, పడమర : పి.హెచ్.కె.విశ్వనాథం గారి భూమి. ఆస్తి నెం.2 : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ల మండలం, ఏలూరుపాడు గ్రామం, ఆర్.యస్.నెం.192/3 వద్ద 264 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ నివేశ స్థలము యావదాస్తి డాక్యుమెంట్ నెం.3575/1985 ప్రకారం శ్రీమతి సంకా రామసీత గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : పోరంబోకు భూమి, దక్షిణం : డ్రైనేజ్ కెనాల్ (జి.పి.రోడ్డును చేరియున్న), తూర్పు : చిన్న వెంకటేశ్వర్లు గారి భూమి, పడమర : టి.ఆదిలేలు మంగ లక్ష్మీ తాయారు గారి భూమి.
6	ఋణగ్రహీత(లు) : శ్రీ తరపట్ల వీరాస్వామి, తండ్రి : రవి కుమార్, డి.నెం.33-6-13, అమ్ముగల్లపాలెం, చిత్రాలు చెరువు గట్టు, 17వ వార్డు, పాలకొల్లు-534260. పశ్చిమ గోదావరి జిల్లా, హామీదారు : శ్రీ దాసరి దాక్టర్‌బాబు, తండ్రి : శామ్యూల్, చర్చి వీధి దగ్గర, వడ్డిపర్రు-534267, పశ్చిమ గోదావరి జిల్లా. డిమాండ్ నోటీసు తేది : 18.11.2019; స్వాధీనత తేది : 09.03.2021; ముందస్తు అమ్మకం నోటీసు ప్రకటన తేది : 10.03.2025; సెక్యూర్డ్ క్రెడిటార్ : పాలకొల్లు బ్రాంచ్; స్థిరాస్తి వివరములు: ఏలూరు, ఆర్.ఆర్.పేట, వాసా వారి వీధి, శ్రీ తిరుపతమ్మ గుడి దగ్గర, డి.నెం.23/బి-7-20/1, టి.యస్.నెం.101/57 లోని సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన 89.5 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఆర్‌సిసి భవనము శ్రీతరపట్ల వీరాస్వామి గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : ఉమ్మడి దారి, దక్షిణం : దాసరి దాక్టర్‌బాబు గారి ఉమ్మడి భవనము ఆస్తి, పడమర : చనపతి గురువులు గారి ఆస్తి, ఉత్తరం : మానెం ప్రకాశరావు మరియు వారి చట్టరీత్యా వారసుల మరియు ఇతరుల ఆస్తి.

ప్రదేశం : తాడేపల్లిగూడెం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, తాడేపల్లిగూడెం-534102

క్లుప్తంగా

హైదరాబాద్, తిరుపతి బస్సులకు పట్టణంలోనూ పికప్ పాయింట్స్

తణుకు అర్బన్: తణుకు ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్, తిరుపతి వెళ్లే బస్సులు ఇకపై పట్టణ మీదుగా ప్రయాణిస్తాయని డిపో మేనేజరు సప్పా గిరిధర్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఈ బస్సులు వైజంక్షన్ మీదుగా వెళుతున్నాయని, ప్రయాణికుల సౌకర్యార్థం ఇక నుంచి తణుకు డిపోలో బయలుదేరే ఈ బస్సులు పట్టణంలోని పాత బస్టాండ్, టౌన్ హాల్ కాంప్లెక్స్, నరేంద్ర సెంటర్, కేశవ స్వామి గుడి, ఎన్టీఆర్ పార్కు, ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల, షర్మిష్ట సెంటర్ మీదుగా తేతలి వైజంక్షన్‌కు చేరుకుని ప్రయాణించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా తణుకు నుంచి గుండుగొలను మధ్యలో ఉన్న ముఖ్యమైన గ్రామాల్లో కూడా పికప్ పాయింట్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని హైదరాబాద్, తిరుపతి వెళ్లే ప్రయాణికులు తమకు అనుకూలమైన ప్రాంతాల్లో బస్సులు ఎక్కవచ్చని వివరించారు. తణుకు ఆర్టీసీ అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పది పరీక్షలు ప్రశాంతం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో పదో తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు హిందీ పరీక్ష జరిగింది. పట్టణంలో 8 సెంటర్‌లలో జెడ్పీ ఉన్నత పాఠశాల, సుబ్బారావుపేట మునిసిపల్ ఉన్నత పాఠశాల, కడకట్ల కోడే వెంకట్రావు మునిసిపల్ ఉన్నత పాఠశాల, భాష్యం, శ్రీ చైతన్య, నారాయణ, కింబర్లీ, సెంట్ జోన్స్ సెంటర్‌లలో పరీక్షలు నిర్వహించారు. కేంద్రాలు వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్షకు హాజరుకావాల్సిన వారు మొత్తం విద్యార్థులు 1,766 మంది కాగా 1,732 మంది హాజరయ్యారు. 34 మంది హాజరు కాలేదు. స్క్వాడ్ భీమవరం అధికారులు ఆయా కేంద్రాలను తనిఖీలు చేశారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని సంబంధిత అధికారులు వివరించారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు



పుల్లాయగూడెం గ్రామంలో బెల్ట్ షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ సిబ్బంది

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని పుల్లాయగూడెం గ్రామంలో బుధవారం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్ట్ షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి ఏడు డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ ఇ.స్వరాజ్యలక్ష్మి తెలిపారు. ఎక్సైజ్ ఎస్సైలు మురళీమోహన్, దొరబాబు, సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

పెంటపాడు: స్వస్వయం ఉపాధి పథకం కింద రుణాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి పథకం కింద రుణాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు పత్రాలను రెండు సెట్లు చొప్పున మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సునీతా విలియమ్స్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): సునీతా విలియమ్స్ అంతరిక్ష కేంద్రంలో 9 నెలలు గడిపి విజయవంతంగా భూమికి చేరుకున్నారని ఆమె ఓర్పు, సహనాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆదర్స్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షుడు రొక్కాల నాగబుజ్జి కొనియాడారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎనిమిది రోజులు అంతరిక్ష యాత్రకని బయలుదేరి 286 రోజులు అంతరిక్షంలో చిక్కుకుపోయి సురక్షితంగా భూమి మీద ఈ రోజు దిగిన సందర్భంగా సునీతా విలియమ్స్ సహనం, ధైర్యాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

అదనపు కట్నం వేధింపుల కేసు నమోదు

భీమవరం: అదనపు కట్నం కోసం భర్త, అతని కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని గునుపూడికి చెందిన శీలంశెట్టి దివ్యశ్రీ ఉమాసోమశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి..గునుపూడికి చెందిన యిర్రింకి సత్యనారాయణ కుమార్తె దివ్యశ్రీ ఉమాసోమశ్వరికి విజయవాడ అరండల్‌పేట ఉస్సేన్‌సాహెబ్ వీధికి చెందిన శీలంశెట్టి మురళీమోహన్‌తో 2012 మార్చి 8వ తేదిన వివాహమైంది. పెళ్లి సమయంలో రూ.3 లక్షలు కట్నం, రూ.50 వేలు అడబడుచు కట్నంతో పాటు రూ.లక్ష విలువైన సారె ఇచ్చారు. వీరి కాపురం కొంతకాలం సక్రమంగా సాగడంతో పాప పుట్టింది. తరువాత నుంచి అదనపు కట్నం కోసం భర్త మురళీమోహన్‌తో పాటు అత్త, మామలు ఇతర కుటుంబ సభ్యులు వేధించడం ప్రారంభించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భీమవరం వన్‌టౌన్ ఏఎస్సై ఎం.రామకృష్ణ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అసలు మరిచారు.. కొసరు తీశారు

మొదటి ఫ్లై ఓవర్ బ్రిడ్జి శిథిలం తప్పదా !



బ్రిడ్జి ప్రక్కన ఉన్న చెట్లు కొమ్మలను హైడ్రాలిక్ లేడర్‌తో తొలగిస్తున్న పురపాలక సంఘం సిబ్బంది





వంతెన పిల్లర్స్, స్లాబులు, బీమ్స్‌పై అలాగే ఉన్న మొదళ్లు, వేర్లు, కాండంతో కూడిన పచ్చని మొక్కలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): మొదటి ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ప్రమాదకరంగా ఉన్న మొక్కలను తొలగించాలని, లేని పక్షంలో బ్రిడ్జి శిథిలమవుతుందని అధికారులు స్పందించాలని సాక్షి దిన పత్రికలో మార్చి 6వ తేదీన 'వంతెన ఎక్కిన మొక్కలు' అనే శీర్షికన కథనం వచ్చింది. అయితే ఇటీవల పురపాలక సంఘం సిబ్బంది ఆధ్వర్యంలో బ్రిడ్జి ప్రక్కగా ఉండి, బాగా పైకి వచ్చిన చెట్లు కొమ్మలను మాత్రమే తొలగించారు. బ్రిడ్జిపై తిరుగుతున్న వాహనాలకు, అడ్డు పడకుండా ఉండేందుకు వీలుగా హైడ్రాలిక్ లేడర్, స్కై లిఫ్ట్‌తో చెట్లు కొమ్మలను తొలగించారు. వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా బయిటకు పంపారు. అంతవరకు బాగానే ఉంది. వాస్తవానికి సాక్షి కథనంలో మొదటి ఫ్లై ఓవర్‌కు సంబంధించి బ్రిడ్జికి ఇరువైపుల, బ్రిడ్జి పొడవునా పిల్లర్స్‌పైన, భీమ్‌లపై, సైడ్ శ్లాబు అంచులలోను రావి, మర్రి మొక్కలు మొలవడం, వాటిని తొలగించకపోతే బ్రిడ్జి శిథిలమవుతుందని కథనం ప్రచురించడం జరిగింది. అందుకు భిన్నంగా వంతెన పొడవునా, బ్రిడ్జి ప్రక్కన ఉండి పైకి వచ్చిన చెట్లు కొమ్మలను మాత్రమే నరికి మమఅనిపించారు. అక్కడ అక్కడ బ్రిడ్జిపైన మొలిచిన, పురపాలక సంఘం కార్మికులకు చేతికి అందని కొమ్మలను మాత్రమే తీశారు. పురపాలక సంఘానికి సంబంధం లేదనుకొన్నారో... ఏమో, ఆర్అండ్‌బి వాళ్లు చూసుకుంటారులే అనుకొన్నారో బ్రిడ్జిపై మొలిచిన మొక్కలను అలానే ఉంచారు. వేర్లు, కాండం, మొదళ్లు అలానే ఉన్నాయి. రానున్న రోజులలో వర్షకాలం నాటికి ఆ మొక్కలు తిరిగి పెద్ద మొక్కలుగా మారి బ్రిడ్జిని పగళ్లు ఏర్పడి శిథిలం చేసే అవకాశాలు కానవస్తున్నాయి. బ్రిడ్జిపై మొలిచిన మొక్కలను యాసిడ్‌ను ఉపయోగించడంతో పాటు ప్రత్యేక విధానంలో వాటిని తొలగించడం, అనంతరం సిమ్మెంట్‌తో బీమ్స్, పిల్లర్స్, శ్లాబ్‌లను పూడ్చాల్సి ఉంటుందని పలువురు అంటున్నారు. అధికారులు ఆ దిశగా అడుగులు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్ అండ్ బీ ఈఈ వివరణ:
దీనిపై అర్అండ్‌బీ తాడేపల్లిగూడెం డిప్యూటీ ఈఈ సాంబశివరావును వివరణ కోరగా ఆర్అండ్‌బీకి సిబ్బంది కొరత ఉందన్నారు. ఈ కారణంగా చిన్న, చిన్న పనులు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నామని, నిర్వహణ సంబంధమైన నిధులు కొరత సైతం ఉందన్నారు. త్వరలో ఆయా పనులు చేపట్టి ఆయా సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు.

దోమల ఆవాసాలను నిర్వీర్యం చేయాలి



పడాల గ్రామంలో దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: దోమల ఆవాసాలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయాలని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వీ.లక్ష్మణరావు అన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రామన్నగూడెం పీహెచ్‌సీ పరిధి పడాలలో జరుగుతున్న వెక్టార్ కంట్రోల్, హైజీన్, ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామ ఆరోగ్య కార్యదర్శి జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీనారాయణ, పార్వతి, శ్రీలక్ష్మి, ఆరోగ్య సహాయకులు రాధాకృష్ణ, ఆర్.కాంతారావు, ఆశాలు మేరీ, రాధ, లక్ష్మి పాల్గొన్నారు.

మలుపులు ప్రమాదాలకు పిలుపులు



అత్తిలి- అలంపురం మార్గంలో ప్రమాదకరంగా ఉన్న మలుపు.



అత్తిలి మండలం కె సముద్రపుగట్టు వద్ద మలుపు.

- ప్రమాదాలకు నిలయంగా ఆర్అండ్‌బీ రహదార్లు
- కానరాని హెచ్చరిక బోర్డులు

అత్తిలి: మండలంలోని ఆర్అండ్‌బీ రహదారులపై ఉన్న ప్రమాదకర మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈరోడ్డు ప్రమాదాలలో ప్రయాణికులు క్షతగాత్రులు అవుతున్నారు. తణుకు–భీమవరం మార్గంలో అత్యధిక మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటిలో అత్తిలి మండలం కె సముద్రపుగట్టు, పాలూరు, ఈడూరు, కంచుమర్రు, స్కిన్నెరపురం గ్రామాల పరిధిలో మలుపుల వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అత్తిలి- అలంపురం, ఉరదాళ్లపాలెం- దువ్వ అర్అండ్‌బీ రహదారులపై ఉన్న మలుపుల వద్ద తరచు ప్రమాదాలు జరిగి ప్రయాణికులు గాయాల పాలౌతున్నారు. జనవరిలో బల్లిపాడు సమీపంలో ఉన్న మలుపు వద్ద కారు వేగంగా వచ్చి మలుపు గుర్తించక పక్కనే ఉన్న మురుగుడ్రెయిన్ లోకి దూసుకెళ్లింది. ఇదే ప్రాంతంలో వారం వ్యవధిలో రెండు పర్యాయాలు కారు ప్రమాదాలు జరిగాయి. ఈమలుపుల వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులు కానీ, స్పీడ్ బ్రేకర్‌లు లేక పోవడంతో ఈప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈమార్గంలో దువ్వ దానేశ్వరి అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వాహనాలపై వస్తుంటారు. కొన్ని మలుపుల వద్ద రోడ్డు వెంబడి చెట్లు, ముళ్ల పొదలు అల్లుకుపోవడంతో ఎదురుగా వచ్చేవాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో మలుపుల వద్ద అనేక మంది ప్రయాణికులు అదుపు తప్పి జారిపడి క్షతగాత్రులు అయిన సంఘటనలు అనేకం జరిగాయి. ఆర్అండ్‌బీ శాఖ అధికారులు ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత



తణుకులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం అందజేస్తున్న పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి

తణుకు అర్బన్: వైఎస్సార్ సీపీ తణుకు పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త సుమల సాయి చంద్రశేఖర్ తల్లి రమణమ్మ ఇటీవల మృతి చెందిన సందర్భంగా బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి బాధితుల నివాసానికి వెళ్లిన శేషగిరి ఈ ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడతామని చెప్పారు. మాజీమంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చంద్రశేఖర్‌కు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సభ్యులు వెలగల సాయిబాబారెడ్డి, వద్లూరి సీతారాం, పులెపు సూర్యచంద్రరావు, బెజ్జవరపు హేమశ్రీ, బెజ్జవరపు సాక్షి, వై.రామకృష్ణ, రేలంగి రాంబాబు పాల్గొన్నారు.

పది విద్యార్థులను సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాలి



పైడిపర్రులో విద్యార్థుల ఇంటికి వెళ్లి పలు సూచనలు చేస్తున్న హెచ్‌ఎం ఏడుకొండలు

తణుకు అర్బన్: పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు టీవీ, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు కృషి చేయాలని పైడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు అన్నారు. మంగళవారం రాత్రి పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారు చదువుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా విద్యకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చేలా పాటుపడాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎం.ఏసుకృప, రామకృష్ణ, జయరాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రహదారులు అభివృద్ధి చేయండి సారూ..



తణుకు రెడ్డి అండ్ రెడ్డి లేఅవుట్‌లో గుంతలు పడిన కంకర రోడ్డు



తణుకు రెడ్డి అండ్ రెడ్డి లేఅవుట్ రోడ్డులో గుంతల్లో ప్రయాణిస్తున్న వాహనదారులు

తణుకు అర్బన్: తణుకు కొండాలమ్మ పుంత నుంచి ఇరగవరం రోడ్డులోకి ప్రవేశించే ఆధారిత రెడ్డి అండ్ రెడ్డి లేఅవుట్ రహదారులు గుంతలమయమైపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 100కిపైగా ఇళ్లు ఉండగా నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఈ రహదారుల మీదుగా ప్రయాణాలు చేస్తుంటారు. లేఅవుట్‌తో పాటు అదే ప్రాంతంలో ఉన్న జగనన్న కాలనీకి వెళ్లాలన్నా ఇదే రహదారులు ఆధారమని, కొండాలమ్మ పుంత రోడ్డు నుంచి ఇరగవరం రోడ్డుకు చేరుకోవాలంటే దగ్గర మార్గం అనే ఉద్దేశ్యంతో నిత్యం ఈ రహదారులు రద్దీగా ఉంటాయని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు గుంతలు పడడంతోపాటు కంకర రోడ్డు కావడంతో ప్రయాణికుల కళ్లలో పడుతుండడంతో పాటు, స్థానికంగా ఉన్న ఇళ్లన్నీ కంకరమయం అయిపోతున్నాయని వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని, ఇంటి బయట ఒక్క నిముషం కూడా ఉండలేకపోతున్నామని మునిసిపల్ అధికారులు తక్షణమే ఈ రహదారులు అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ముగిసిన అమ్మవార్ల జాతర



అమ్మవారి నైవేద్యం వద్ద పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

కాళ్ల: మండలంలోని బొండాడ గ్రామంలో కొలువైన గ్రామ దేవతలు శ్రీపోలేరమ్మ, శ్రీమహాలక్ష్మి అమ్మవార్ల 50వ జాతర మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. దీనిలో భాగంగా అమ్మవార్ల ఆలయ ప్రాంగణంలో అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. తొలుత అమ్మవార్లకు భారీ నైవేద్యం సమర్పించారు. ఈ అన్నదానంలో సుమారు 4000 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సంఘం అధ్యక్షుడు మందపాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ నెల 9న ప్రారంభమైన జాతర మహోత్సవాలు గ్రామస్తులు సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో గొర్ల లక్ష్మణ్, మేకా వెంకన్నబాబు, దాసరి రాజు, మందపాటి వెంకన్న, గుడిగుంట్ల ఫణీంద్ర, అరిటాకుల సత్యనారాయణ, ఈఓ ఆంజనేయ రాజు, జాతర కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

భర్తపై ఫిర్యాదు

ఉండి: గ్రామానికి చెందిన చిటికినీటి సత్యలక్ష్మి తిరుపతికి చెందిన వేంపల్లి వినోద్‌కుమార్‌ను 10 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. వివాహానంతరం అదనపు కట్నం తేవాలంటూ వేధింపులు ప్రారంభమయ్యాయి. వేధింపులు భరించలేని సత్యలక్ష్మి ఉండికి చేరుకుని కుటుంబీకుల సహాయంతో పోలీసులకు భర్త, అత్తమామలు నాగరాజు శ్రీదేవిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



వార్డుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తాడేపల్లిగూడెం (టీఓసీ): కీటకజనిత ప్రదేశాలను నిలువరిద్దామని, దోమ పుట్టకుండా, కుట్టకుండా చూద్దామని, ప్రజలు సహకరించాలని సబ్ యూనిట్ అధికారి వై.వీ.లక్ష్మణరావు, వైద్యాధికారి టి.గంగాధర, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జే.విల్సన్ బాబులు అన్నారు. యాగర్లపల్లి పరిధిలోని 25వ వార్డులో సబ్ యూనిట్ హెల్త్ సిబ్బందిచే వెక్టార్ కంట్రోల్ హైజీన్, క్షేత్రస్థాయి పరిశీలనలు, ర్యాలీలు నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలలో తడి ప్రదేశాలు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఎ.ఎన్.ఎంలు, ఆశాలు ఆధ్వర్యంలో ఇంటింటా నాన్ కమ్యూనికబుల్ వ్యాధులపై స్క్రీనింగ్‌లు చేశారు. సంపూర్ణ పోషకాహారం తప్పక తీసుకోవాలని అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలు, గర్భిణీలకు అవగాహన చేశారు. ఆరోగ్య కార్యకర్తలు ధనలక్ష్మి, ఆశాలు సీతరత్నం, కుమారి, ఆరోగ్య సహాయకులు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

అవసరానికి మించి ఎరువులు వాడొద్దు



ఉరదాళ్లపాలెం పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ రాజేష్

అత్తిలి: రబీపంటపై రైతులు అనవసరంగా ఎరువులు వాడరాదని మండల వ్యవసాయశాఖ అధికారి టీకే రాజేష్ చెప్పారు. బుధవారం అత్తిలి మండలంం ఉరదాళ్లపాలెం, తిరుపతిపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దాళ్వాపంటకు కాంప్లెక్స్ ఎరువులు, యూరియాను అవసరానికి మించి వాడరాదన్నారు. ప్రస్తుతం పంటచేలు ఆరోగ్యంగా ఉన్నందున ఎటువంటి పురుగుమందులు పిచికారీ చేయరాదన్నారు. దాళ్వా పంట కోసే ముందు రైతులు నవధాన్యాల విత్తనాల విత్తనాలు చల్లుకోవడం ద్వారా భూసారాన్ని పెంచుకోవాలన్నారు. నవధాన్యాల విత్తనాలు చల్లడం ద్వారా భూమిలో మిగిలిపోయిన పోషకాలను స్వీకరిస్తాయన్నారు. సేంద్రియ పదార్థాలు పెరిగి భూసారం పెరుగుతుందన్నారు. నవధాన్యాల కిట్లు కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏఓ రాజేష్ కోరారు.

● రహదారులను కమ్మేసిన పొగమంచు



పెంటపాడు మండలం ప్రత్తిపాడు జాతీయరహదారిపై కమ్మేసిన పొగమంచు

పెంటపాడు: పెంటపాడులో బుధవారం తెల్లవారు జామునే పొగమంచు కమ్మేసింది. ఉదయం శీతాకాలం మాదిరిగా తీవ్ర చలి, రహదారులను కమ్మేస్తున్న పొగమంచు ఉంటే, 11 గంటలకు ఎండ, ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వాతావరణ మార్పులతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఉదయం వర్షంలా మంచు కురుస్తుంటే రహదారిపై ప్రయాణాలు కష్టంగా మారాయి.

ఆక్రమణల తొలగింపు



నౌడూరు జంక్షన్‌లో ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు

వీరవాసరం: నౌడూరు జంక్షన్‌లో ఆక్రమణలను హైకోర్టు ఉత్తర్వుల మేరకు బుధవారం తొలగించారు. నిత్యం రద్దీగా ఉండే నవుడూరు జంక్షన్‌లో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురి కావడం ఆర్అండ్‌బీ రహదారికి ఆనుకుని ఇరువైపులా అక్రమ కట్టడాలు నిర్మించుకోవడంతో పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ స్థలంలోని అక్రమణలను వెంటనే తొలగించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు ఆక్రమణలను తొలగించారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ ఏఈ మూర్తి అన్నారు. తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, ఎంపీడీవో బిరుదుకోట అప్పారావు, ఎస్సై రవికుమార్, కార్యదర్శులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో ఆక్రమణలను పూర్తిగా తొలగించారు.

గాలికుంటు వ్యాధిని నిర్మూలించాలి



పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారిణి కెల్లా భార్గవీసత్య

ఆకివీడు: పశువుల్లో గాలి కుంటు వ్యాధి ఇతర పశువులకు వ్యాప్తి చెందుతుందని మండల పశువైద్యాధికారిణి కెల్లా భార్గవీసత్య చెప్పారు. మండలంలోని పెదకాపవరంలో పశు వైద్యశాలలో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి నియంత్రణకు టీకాలే ముఖ్యమన్నారు. వ్యాధి సోకిన పశువుల్లో పని సామర్థ్యం, పాడి ఉత్పత్తి తగ్గిపోతాయని ఆమె చెప్పారు. వ్యాధిని అంతమొందించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. నాలుగు నెలలు పైబడిన ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు వ్యాధి ప్రబలకుండా టీకాలు వేయించాలని సూచించారు. పశువుల్లో నోరు, కాలి గిట్టల మధ్య పుండ్లు రావడం, 104 జ్వరం ఉండటం వంటివి వ్యాధి లక్షణాలన్నారు. కార్యక్రమంలో మండల వెటర్నరీ అధికారి పరిశుద్ధం, గోపాల మిత్ర పాండురంగారావు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం తణుకు
90102 23729
90100 68395
90100 51493
Office mail : tpgadvt@gmail.com